క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీలో 150 కుటుంబాల చేరిక



పార్టీలో చేరిన వారితో విష్ణువర్ధన్‌రెడ్డి

అల్లూరు: స్థానిక చవటపాళేనికి చెందిన 150 కుటుంబాల టీడీపీ మద్దతుదారులు ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు దేవరకొండ సామియేలుబాబు, లక్ష్మణ్‌రాజు ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వీరికి వైఎస్సార్‌సీపీ నెల్లూరు లోక్‌సభ ఎన్నికల పరిశీలకులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

తండ్రికి మద్దతుగా తనయుడి ప్రచారం



కావలి: కావలి నియోజకవర్గ అభివృద్ధికి వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తనయుడు బాలసాకేత్‌రెడ్డి కోరారు. ఆదివారం ఆయన తన తండ్రికి మద్దతుగా పట్టణంలోని 2వ వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు. భార్య మహిమరెడ్డితో కలిసి ఇంటింటికి ఓట్లు అభ్యర్థించారు. త్వరలో జరిగే ఎన్నికల్లో కావలి ఎమ్మెల్యేగా తన తండ్రిని, నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు. పార్టీ నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, జనిగర్ల మహేంద్ర, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

రామిరెడ్డిని ఆశీర్వదించండి



కావలి: కావలి నియోజకవర్గ అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన సతీమణి ఆదిలక్ష్మి కోరారు. మండలంలోని రుద్రకోట పంచాయతీలోని ఎస్సీకాలనీలో ఆదివారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఫ్యాన్‌గుర్తుపై ఓటేసి కావలి ఎమ్మెల్యేగా రామిరెడ్డి, నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు.

జగన్ పాలనలో అన్ని వర్గాలకు లబ్ధి



కలిగిరి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరిందని దళిత క్రైస్తవ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు కలవెల ఏలీషాకుమార్ తెలిపారు. కలిగిరిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నాడు–నేడు ద్వారా పేద ప్రజలకు మెరుగైన విద్య, వైద్య సౌకర్యాలు కల్పించిందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేశారన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమానికి జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్టీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, స్థానిక నాయకులు పాలూరు కొండారెడ్డి, కూనిపోగు ఇర్మియ, యలపల తిరుపాలు, దమ్ము శ్రీనివాసులు, హజరత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోండి

ఉదయగిరి: పోలింగ్ సిబ్బంది అందరికీ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు ఉదయగిరి ఆర్వో రాజారమేష్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోని సిబ్బంది సైతం తమ విధుల ఆర్డర్ కాపీని ఫెసిలిటేషన్ సెంటర్‌లో చూపి ఓటును వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ నెల 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కల్పించిందని తెలిపారు.

నేడు విజయ సంకల్పయాత్ర

దుత్తలూరు: మండలంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సోమవారం విజయసంకల్పయాత్ర నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి ఆదివారం తెలిపారు. ఉదయం 7 గంటలకు నందిపాడు, 9 గంటలకు సోమలరేగడ, 10 గంటలకు బోడవారిపల్లి, మధ్యాహ్నం 12 గంటలకు నర్రవాడ బీసీ కాలనీ, మధ్యాహ్నం 3 గంటలకు బండకిందపల్లి, సాయంత్రం 4 గంటలనుంచి దుత్తలూరు పంచాయతీ పరిధిలోని ఏసీ కాలనీ, లక్ష్మీపురం, ఎట్టిపాళెం, కమ్మవారిపాలెం, బీసీ కాలనీ, దుత్తలూరు సెంటర్, ఏఏ కాలనీ, దుత్తలూరు గ్రామాల్లో యాత్ర సాగుతుందని చెప్పారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో దగదర్తి ఎయిర్‌పోర్టు

- కావలిలో ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు
- వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి



దగదర్తి మండలంలో విజయసాయిరెడ్డి, రామిరెడ్డికి హారతి పడుతున్న మహిళలు

కావలి(దగదర్తి): నెల్లూరు జిల్లాకు అంతర్జాతీయ ప్రమాణాలతో దగదర్తి విమానాశ్రయం నిర్మించాలన్నది తన సంకల్పం, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశమని, దాన్ని నిజం చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కావలి నియోజకవర్గ పరిధిలోని దగదర్తి మండలం శ్రీరాంపురం చుట్టుపక్కల గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి ఆదివారం ఆయన రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా ఈ ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పాటుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. కావలిలో ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపడతామన్నారు. దగదర్తి మండలంలోని 20 గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు రక్షిత మంచినీటి పథకం ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న రెండేళ్లలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ఈ ప్రాంతంలోని తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పెదపుత్తేడు పేరును రికార్డుల్లో అధికారికంగా శ్రీరాంపురంగా మార్చేందుకు ప్రత్యేక జీఓ తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికలు పేదలు, పెత్తందార్లకు మధ్య జరుగుతున్న సంగ్రామమని అభివర్ణించారు. పేదలు, బడుగు బలహీన వర్గాల వైపు వైఎస్సార్‌సీపీ నిలుచుంటే, పెత్తందార్లు, బూర్జువాలకు టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ కూటమి కాపు కాస్తోందన్నారు. పేదల కోసం వైఎస్సార్‌సీపీ చేస్తున్న ఎన్నికల పోరాటంలో మీరంతా పేదలు, బడుగు బలహీన వర్గాలవైపు ఉంటారని ఆశిస్తున్నామన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్‌సీపీకే దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాలు భవిష్యత్‌లో కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీకి ఓటేసి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. చంద్రబాబు నేడు అనేక హామీలు ఇస్తున్నాడని, 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆయన ఇచ్చిన హామీల్లో ఎంత మేరకు నేరవేర్చాడో ప్రజలు ఒకసారి గుర్తుచేసుకోవాలన్నారు. ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిన నేత జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. నిగర్వి, నిజాయతీపరుడు, ఇచ్చిన మాట తప్పని వాడు, ప్రజల గుండెల్లో ఉండే వ్యక్తి కావాలో, అబద్ధాలు చెప్పి ఇచ్చిన హామీలు తుంగలో తొక్కిన చంద్రబాబునాయుడు కావాలో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని మరోసారి గెలిపించుకుని రానున్న ఐదేళ్లలో ఎక్కడా రాజీ పడకుండా సంక్షేమాభివృద్ధిని సమతుల్యంగా పాటిస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్దామని కోరారు.

అన్ని రకాలుగా కావలి అభివృద్ధి

ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కావలిలో కాలుపెట్టిన మొదటి రోజే విజయసాయిరెడ్డి ఇక్కడ దగదర్తి ఎయిర్‌పోర్టు త్వరితగతిన నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారని, ఆయన్ను గెలిపించుకుంటే కావలి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి, కావలి ఎమ్మెల్యేగా తనను గెలిపించి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు.

హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ప్రతాప్‌రెడ్డిని దీవించండి

రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డిని ప్రజలంతా దీవించాలని కోరారు. నెల్లూరువాసి అయిన విజయసాయిరెడ్డి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా అవార్డు స్వీకరించారని గుర్తుచేశారు. ఆయన్ని నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిలబెట్టారంటే మన జిల్లాకు ఆయన ఇస్తున్న ప్రాధాన్యతను అర్థం చేసుకోవచ్చన్నారు. పెనాక మదన్‌మోహన్‌రెడ్డి తన స్వగ్రామమైన శ్రీరాంపురంలో అరబిందో సీఎస్సార్ ఫండ్స్ రూ.కోటితో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారని ఆయన సేవలు కొనియాడారు. విజయసాయిరెడ్డిని ఎంపీగా గెలిపించుకుంటే ఈ గ్రామం ప్రత్యేకంగా అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాళ్లూరు ప్రసాద్‌నాయుడు, నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు గుణపాఠం చెప్పండి



కావలి రూరల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న విజయసాయిరెడ్డి, రామిరెడ్డి, బీద, విష్ణు

కావలి: ప్రజలకు సేవలందిస్తున్న వలంటీర్ వ్యవస్థను నిర్వీర్యం చేయాలని చూసిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుకు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. కావలి మండలం సర్వాయపాళెం, ఆనెమడుగు గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నెమాల సుకుమార్‌రెడ్డి తదితరులతో కలిసి ఆయన ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సౌలభ్యం కోసం ముందుచూపుతో ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రజాప్రయోజనాలే లక్ష్యంగా పనిచేస్తున్న వలంటీర్లపై నిమ్మగడ్డ ప్రసాద్‌తో కోర్టుల్లో పిటీషన్లు వేయించి అవ్వతాతలకు పింఛన్లు అందకుండా చేసి వారి ఉసురు పోసుకున్న చంద్రబాబును క్షమించకూడదన్నారు. గత ఐదేళ్లలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక మార్పులతో సుపరిపాలన అందించారని తెలిపారు.గత పాలకులకు భిన్నంగా మేనిఫెస్టోలో పొందుపరిచిన 99 శాతం హామీలను అమలు చేశారని వివరించారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కోసం జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ బడుగు బలహీన వర్గాల హక్కులను కాపాడేది వైఎస్సార్‌సీపీ మాత్రమేన్నారు. మీకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు రామిరెడ్డి, నేను ముందుంటామని హామీ ఇచ్చారు. నెల్లూరు ఎంపీగా తనను, కావలి ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ పక్రియ



కావలి: పోలింగ్ సరళిని తెలుసుకుంటున్న కలెక్టర్ హరినారాయణన్

కావలి: నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ పక్రియ ఆదివారం ప్రశాంతంగా సాగింది. కావలిలోని జెడ్పీ హైస్కూల్‌లోని పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లో పోలింగ్ సరళిని జిల్లా ఎన్నికల అధికారి హరినారాయణన్ పరిశీలించారు.

711 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు నమోదు

ఉదయగిరి: స్థానిక జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌కు ఉదయం 7 గంటల నుంచే ఉద్యోగులు తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో 2,336 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉండగా, తొలిరోజు 711 మంది ఓటు వినియోగించుకున్నారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, ఉదయగిరి జోనల్ అధికారి బాపిరెడ్డి కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.

కేంద్రం వద్ద స్వల్ప ఉద్రిక్తత

పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌కు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ఒకే సమయంలో చేరుకోవడంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇరు పార్టీల కార్యకర్తలు తమ అధినేతల వెంట పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించడానికి యత్నించారు. కొందరు తెలుగు తమ్ముళ్లు పోలీసులు వారిస్తున్నా లోపలికి ప్రవేశించగా పోలీసులు అప్రమత్తమై బయటకు పంపించడంతో పరిస్థితి సర్దుమణిగింది.



ఉదయగిరిలో పోస్టల్ బ్యాలెట్ వేసేందుకు బారులు తీరిన ఉద్యోగులు

రామచంద్రాపురంలో టీడీపీ ఖాళీ



రామచంద్రాపురంవాసులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి



పార్టీలో చేరిన 32వ వార్డు కుటుంబాలతో ఆదిలక్ష్మి



కాపునేత రవినాయుడును పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి

కావలి: మండలంలోని రామచంద్రాపురంలో టీడీపీ ఖాళీ అయింది. టీడీపీ వార్డు సభ్యుడు బండ్ల రామ్మూర్తితో పాటు 30 కుటుంబాల మద్దతుదారులు ఆ పార్టీని వీడి ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి కావలిలోని తన నివాసంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీకి 25 ఏళ్ల పాటు పనిచేసినా గుర్తింపులేదని వాపోయారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనకు ఆకర్షితులమై వైఎస్సార్‌సీపీలో చేరామని పేర్కొన్నారు. కావలి అభివృద్ధికి పాటు పడుతున్న రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు.

- పట్టణంలోని 32వ వార్డుకు చెందిన 30 కుటుంబాల టీడీపీ మద్దతుదారులు ఆదివారం వైఎస్సార్ సీపీలో చేరారు. 32వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి చల్లా లక్ష్మణరావు, వార్డు పరిశీలకుడు చెన్నకేశవనాయుడు ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ నాయకులు పల్లపు కొండలు, అన్నపూర్ణ శ్రీనివాస్, ద్రోణాదుల వెంకటరావు పాల్గొన్నారు.
- పట్టణానికి చెందిన ప్రముఖ రియల్టర్ వేముల చెన్నకేశవనాయుడు ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన కాపునేత నిస్సంగి రవినాయుడు తన అనుచరగణంతో ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి కావలిలోని తన నివాసంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. శ్రీశైలం దేవస్థానం బోర్డు మెంబర్ కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి, నాయకులు అన్నపూర్ణ శ్రీను, దాసరి శివాజీ, ద్రోణాదుల వెంకటరావు పాల్గొన్నారు.
- కావలి మండలం చెంచుగానిపాళేనికి చెందిన పది కుటుంబాల టీడీపీ మద్దతుదారులు వైఎస్సార్‌సీపీలో చేరారు. జెడ్పీటీసీ జంపాని రాఘవులుగౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వీరికి ఎమ్మెల్యే సతీమణి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీ లో చేరిన వారిలో నాగభూషణం, మురళి, శేషయ్య, చెంచులు, యానాది, అచ్చయ్య, చిన్నతిరుపతి, వెంకటేష్, శీనయ్య తదితరులు ఉన్నారు.

వెలుగొండ జలాలతో మెట్టప్రాంతం సస్యశ్యామలం

- వైఎస్సార్‌సీపీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి



ఎస్‌టీ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

వరికుంటపాడు: ఉదయగిరి ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదిస్తే పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ పనులను త్వరితగతిన పూర్తి చేసి మెట్టప్రాంతమైన ఉదయగిరిని సస్యశ్యామలం చేసేందుకు కృషి చేస్తానని వైఎస్సార్‌సీపీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని నల్లబోతులవారిపల్లి కాలనీ, ఇస్కపల్లి, పెద్దిరెడ్డిపల్లి గ్రామాల్లో విజయసంకల్పయాత్రను ఆదివారం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు జనరంజక పాలన అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమైందన్నారు. ఐదేళ్ల పాలనలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. సంక్షేమ పథకాల అమలు ద్వారా బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా ప్రజల ముంగిటకే పాలనను తీసుకొచ్చి విజన్ ఉన్న నేతగా పేరు తెచ్చుకున్నారన్నారు. ఈ ఎన్నికలు పేదలు, పెత్తందారులకు మధ్యన జరుగుతున్నాయన్నారు. ఎన్ని పార్టీలు ఏకమైనా, ఎన్ని కూటమిలు ఏర్పడినా భగవంతుడి ఆశీస్సులు, ప్రజా దీవెనలు ఉన్నంతవరకు జగనన్న గెలుపును ఏశక్తి ఆపలేదన్నారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు ఓటమి భయంతో జగన్‌పై పసలేని ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. వారికి ఓటర్లు తగిన రీతిలో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కరోనా సమయంలో ప్రజలకు అండగా నిలిచి మనోధైర్యాన్ని కల్పించి ప్రాణాలు కాపాడగలిగారన్నారు. ఆ సమయంలో బాబు, పవన్‌కళ్యాణ్‌లు ఎక్కడున్నారని, అప్పుడు గుర్తుకు రాని ప్రజలు ఇప్పుడొచ్చారా అని ఎద్దేవా చేశారు. చంద్రబాబు చిత్రగుప్తుడి లెక్కల్లాగ మేనిఫెస్టోను తయారుచేసి ఓటర్లకు మాయమాటలు చెప్పి మభ్యపెట్టేందుకు యత్నిస్తున్నారన్నారు. ఆయన మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోపై అన్ని వర్గాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. నియోజకవర్గ ప్రజలకు తమ మేకపాటి కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్న విషయాన్ని నియోజకవర్గ ప్రజలు గమనించాలన్నారు. ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యేగా తనను ఫ్యాను గుర్తుపై ఓట్లేసి అత్యధిక మెజార్టీతో గెలపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ అలీఅహ్మద్, పార్టీ మండల కన్వీనర్ ఎం తిరుపతినాయుడు, సర్పంచ్‌లు బీ రమణమ్మ, ఎస్ నాగభూషణం, కే ప్రతాప్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు రామాంజనేయులు, కోఆప్షన్ సభ్యుడు జిలానీబాషా, మహిళా నాయకులు బీ కొండమ్మ, వై సరోజనమ్మ, నాయకులు ఎం సిద్దయ్య, కొండయ్య, యర్రా ఓబయ్య, బీ వెంకటరత్నం, వై వెంకటసుబ్బయ్య, వరలక్ష్మయ్య, ఎం శ్రీనివాసులు, బీ మురళి, ధనుంజయ, రమేష్, సురేష్ పాల్గొన్నారు.

కావలిలో టీడీపీ అడ్రస్ గల్లంతు

- కావ్య ఒంటెద్దు పోకడలతో క్యాడర్ దూరం
- మద్దతు విరమించుకుంటున్న మిత్రపక్షాలు



కావలి: కావలి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ఒంటెద్దు పోకడలతో ఆ పార్టీ క్యాడర్‌లో అయోమయం నెలకొంది. పార్టీ, ప్రజలకు మధ్య వారధిగా ఉన్న కమిటీలు, అనుబంధ కమిటీలను కావ్య అనధికారికంగా రద్దు చేసి ఉదయగిరి గుమస్తాల చేతుల్లో పెత్తనాన్ని పెట్టడంతో అవి కకావికలమయ్యాయి. దీన్ని జీర్ణించుకోలేక 40 ఏళ్లుగా టీడీపీలోనే ఉంటూ పచ్చ జెండా మోస్తున్న నాయకులు, కార్యకర్తలు సైతం ఆ పార్టీని వీడుతున్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కావలిలో మిత్రపక్షాలు సైతం కావ్యకు మద్దతు విరమించుకుంటున్నాయి. రాష్ట్రమంతా టీడీపీకి బీజేపీ, జనసేన మద్దతు ఇస్తుండగా కావలిలో మాత్రం మిత్రపక్షాల నాయకులు టీడీపీ రెబల్ అభ్యర్థి, జనసేన పార్టీ సింబల్‌పై పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్‌వైపు మొగ్గుచూపుతున్నారు. కావ్య అభ్యర్థిత్వాన్ని మొదటి నుంచి టీడీపీ క్యాడర్ వ్యతిరేకిస్తోంది. ఉదయగిరి నియోజకవర్గంలో రౌడీ, కిడ్నాప్ రాజకీయాలు, చిల్లర పనులతో చెడ్డపేరు మూటకట్టుకున్న ఆయనకు టికెట్ ఇస్తే కావలిలో టీడీపీ నామరూపాలు లేకుండా పోతుందని క్యాడర్ ఆందోళన వ్యక్తం చేసింది. చివరకు పార్టీ క్యాడర్ అనుకున్నట్టే అయింది.

గుమస్తాల గుప్పెట్లో కావలి టీడీపీ

కావలి టీడీపీ ఉదయగిరి గుమస్తాల చేతుల్లో చిక్కుకుని విలవిల్లాడుతోంది. కావలి టికెట్ తెచ్చుకున్న కావ్య రాజకీయాలను తన క్వారీ వ్యాపారంలా మార్చేశాడు. ఎన్నికల ప్రచారం నుంచి ఓటర్లకు తాయిలాల పంపిణీ వరకూ అంతా తన గుమస్తాల చేతుల్లో పెట్టేశాడు. క్యాడర్‌ను సమన్వయం చేయగలిగిన చాతుర్యం, వాగ్ధాటి ఉన్న సీనియర్ నాయకులను సైతం పక్కన పెట్టేశాడు. ఏ రోజు ఎక్కడ ప్రచారం చేయాలి, ఎవరికి ఎంత ఇవ్వాలి, ఎక్కడికి ఎంత మంది పంపించాలి, రోజుకు ఎన్ని కండువాలు కప్పాలి, ఒక్కో కండువాకు ఎంత ఇవ్వాలి, తదితర విషయాలన్నీ తన పీఏలు, గుమస్తాలకు అప్పగించాడు. దీంతో పార్టీ క్యాడర్, మిత్రపక్షాల నాయకులు నామమాత్రంగా మిగిలిపోయారు. సీనియర్ నాయకులను సైతం కలిసేందుకు కావ్య ఇష్టపడడం లేదు. ముందుగా అపాయింట్‌మెంట్ తీసుకోవాలని, ముందస్తు అనుమతి లేకుంటే కలిసేది లేదని ఖరాఖండిగా చెబుతుండడంతో కావలిలో టీడీపీకి దిశానిర్దేశం లేకుండా పోయింది. కార్యకర్తలకు ఏం చెప్పాలో, ఎలా చెప్పాలో అర్థంకాక నాయకులు తలలు పట్టుకుంటున్నారు. మరోవైపు పార్టీ నాయకులు, కార్యకర్తలతో సంబంధం లేకుండా చేరికల పేరుతో హడావుడి చేస్తుండడంతో వానే నివ్వెరపోతున్నారు. కండువా కప్పుకుంటే రూ.500, మందు బాటిల్ ఇస్తూ ప్రచారం చేసుకుంటుండటంతో తమ అస్థిత్వం దెబ్బతింటోందని నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు కావ్యకు టికెట్ ఇచ్చేంత వరకు కావలి నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న మాలెపాటి సుబ్బానాయుడు కూడా ప్రచారంలో మొహం చాటేశాడు. బీద రవిచంద్ర అయితే కావ్యను ఓడించడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నట్లు సమాచారం.

ఉదయగిరి అభివృద్ధికి రాజన్నను దీవించండి



కలిగిరి: ఎన్నికల ప్రచార ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తున్న అభినవ్‌రెడ్డి



జలదంకి: బ్రాహ్మణక్రాకలో ప్రచారం చేస్తున్న శ్రీయారెడ్డి



సీతారామపురం: గంధంవారిపల్లిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ పద్మావతి



ఉదయగిరిలో పార్టీలో చేరిన వారితో అభినవ్‌రెడ్డి



ఉదయగిరిలో పార్టీలో చేరిన వారితో అభినవ్‌రెడ్డి

కలిగిరి: ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి తన తండ్రి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని దీవించాలని ఆయన తనయుడు, వైఎస్సార్‌సీపీ యువనేత అభినవ్‌రెడ్డి కోరారు. మండలంలోని చిన్నఅన్నలూరు పంచాయతీలో కుడుమలదిన్నెపాడు పీఏసీఎస్ చైర్మన్ ములకా శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మోటార్‌బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో యువనేత అభినవ్‌రెడ్డి పాల్గొని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యేగా రాజగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, వైస్‌ఎంపీపీ నేలపాటి దొరసానమ్మ, సర్పంచ్ రాగికు మారి, తదితరులు పాల్గొన్నారు.

మామకు మద్దతుగా కోడలి ప్రచారం

జలదంకి: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి మద్దతుగా కోడలు శ్రీయారెడ్డి బ్రాహ్మణక్రాక పంచాయతీలో ఆదివారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. పార్టీ మండలాధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వంటేరు రామచంద్రారెడ్డి, నాయకులు వంటేరు గోవర్ధన్‌రెడ్డి, వేలమూరి శ్రీధర్‌రెడ్డి, చేజర్ల హరిబాబురెడ్డి, వేలమూరి మహేశ్వర్‌రెడ్డి, తుమ్మల శ్రీకాంత్‌రెడ్డి, వేలమూరి చైతన్యరెడ్డి, తుమ్మల శ్రీనివాసులరెడ్డి, ద్రోణాదుల వెంకటేశ్వర‌రెడ్డి, జిలుమూడి వరదారెడ్డి, వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

- ఎల్ఆర్ అగ్రహారం పంచాయతీలో వైఎస్సార్‌సీపీ నాయకుడు గుర్రం జగ్గయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. నాయకులు గుర్రం ధనుష్‌నాయుడు, పొంకు వెంకటేశ్వర్లు, వర్థిని మధుసూదన్ రావు, మేకా కిరణ్, గంగపట్ల యేసురత్నం, మంగళ వీరాస్వామి, ప్రసాద్, అన్నం మోహన్, పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ఇంటింటా ప్రచారం

సీతారామపురం: మండలంలోని గంధంవారిపల్లిలో స్థానిక నాయకులతో కలిసి ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి ఇంటింటా ప్రచారం చేపట్టారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించి వైఎస్సార్‌సీపీని ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఆశీర్వదించాలని కోరారు. జెడ్పీటీసీ చెరుకుపల్లి రమణారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, నాయకులు గాజులపల్లి వేణుగోపాల్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రమణారెడ్డి, జేసీఎస్ కన్వీనరు మాబయ్య, అయ్యవారిపల్లి సర్పంచ్ దుగ్గయ్య, కలివెల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

- రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పీసీ అల్లూరురాజు, సీతారామపురం మాజీ జెడ్పీటీసీ దుగ్గిరెడ్డి గురవారెడ్డి సీతారామపురంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు పార్టీ నాయకులు షేక్ హైదర్‌అలీ, పిడతల ప్రభాకర్, ఆదోని సుబ్బయ్య, ఈరి ప్రసాద్, పిడుగు నవీన్, కనమర్లపూడి పవన్‌కుమార్, ఓంకారం శ్రీహరి, నాదోని రమణయ్య, ప్రదీప్‌రాజు, మండెన శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

కొండాపురం: రామానుజపురంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎడ్లపల్లి వెంకటరమణయ్య, మన్నం వెంకటసుబ్బయ్య, మాజీ ఎంపీటీసీ యరజాల మాల్యాద్రి ఇంటింటా ప్రచారం చేపట్టారు. నాయకులు మాధవయ్య, మద్దెల శీనయ్య పాల్గొన్నారు.

క్లుప్తంగా

జగనన్న పాలనతోనే పేదల ఆర్థికాభివృద్ధి


ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్

సోమశిల : జగనన్న పాలనతోనే పేద ప్రజలు ఆర్థికంగా అభివృద్ధిలోకి వస్తారని కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ పేర్కొన్నారు. అనంతసాగరం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ నుంచి ఆయన ఆదివారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేశారు. అనంతరం గ్రామంలోని పెద్ద మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిపక్ష నేత చంద్రబాబు మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని, ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా విక్రమ్‌రెడ్డిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బట్రెడ్డి జనార్ధన్‌రెడ్డి, సద్దా రవీంద్రరెడ్డి, సర్పంచ్ శోభ, మైనారిటీ నాయకులు ఫయాజ్, షబ్బీర్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా సంక్షేమ కాంతులు


ఎన్నికల ప్రచారంలో శ్రీకీర్తి

సంగం : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటా సంక్షేమ కాంతులు వెల్లివిరుస్తున్నాయని దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి సతీమణి శ్రీకీర్తి అన్నారు. సంగం చెక్‌పోస్టు సెంటర్, తిరుమనతిప్ప వీవర్స్ కాలనీ, రాళ్లచెలికలలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కంటాబత్తిన రఘునాథరెడ్డి, జెడ్పీటీసీ రావుల లక్ష్మీప్రసాద్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ దేవసహాయం, వైఎస్సార్‌సీపీ నేతలు జనార్దన్‌రెడ్డి, భారతీ సిమెంట్ ట్రేడర్స్ రమేష్, రామారావు, రవీంద్రబాబు, జహంగీర్, శివ పాల్గొన్నారు.

నేడు ఏఎస్‌పేటలో ఎమ్మెల్యేల ప్రచారం

అనుమసముద్రంపేట : ఏఎస్‌పేట మండల కేంద్రంలో కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్, ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని మేకపాటి కార్యాలయ సిబ్బంది ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4 గంటలకు ఏఎస్‌పేట ప్రధాన రహదారిలోని దర్గా సెంటర్‌లో ఎన్నికల ప్రచారం చేస్తారని, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ముస్లింలు హాజరు కావాలని కోరారు.

కవి నరేంద్రకు సన్మానం

నెల్లూరు(అర్బన్): స్థానిక గాంధీనగర్‌లో నివాసం ఉంటున్న వర్ధమాన కవి మక్తాల నరేంద్రకు రాజమహేంద్రవరంలో ఘనంగా సన్మానం జరిగింది. కొడవలూరు మండలం నార్తురాజుపాళెం హైస్కూలులో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న ఆయన రాజమహేంద్రవరానికి చెందిన సాహితీ గోదావరి సంస్థ నిర్వాహకులు ఇటీవల నిర్వహించిన తెలుగు రాష్ట్రాల స్థాయి ఉగాది కవితల పోటీల్లో ప్రథమ బహుమతి పొందాడు. ఆదివారం అక్కడి కోదండరామస్వామి దేవాలయ ప్రాంగణంలో జరిగిన కవికోకిల పుస్తకావిష్కరణ సభలో నరేంద్రకు ఉగాది పురస్కారంతోపాటు నగదు బహుమతి అందజేసి సన్మానించారు.

నవ్వుతో ఆరోగ్యం, దీర్ఘాయుష్షు


మాట్లాడుతున్న లాఫింగ్ క్లబ్ నేతలు

నెల్లూరు(అర్బన్): నవ్వు ఆరోగ్యానికి ఎంతో మంచిదని, అంతేకాకుండా దీర్ఘాయుష్కులు కాగలరని జిల్లా జైల్స్ అధికారి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక వీఆర్‌సీ గ్రౌండ్‌లో వీఆర్‌సీ గ్రౌండ్ వాకర్స్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ నవ్వుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నవ్వడం వల్ల పలు రకాల మానసిక రుగ్మతలు కూడా తగ్గిపోతాయన్నారు. లాఫింగ్ క్లబ్ సెక్రటరీ, ఉద్యోగ సంఘాల(జేఏసీ) రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ నవ్వడం ద్వారా నరాలపై ఒత్తిడి తగ్గి బీపీ, షుగర్ నియంత్రణలో ఉంటాయన్నారు. హాస్య యోగా గురువు వెంకురెడ్డి ఆధ్వర్యంలో వివిధ రకాలుగా నవ్వులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. బి.సుబ్బారెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ పాస్ట్ ప్రెసిడెంట్ నేతాజీ సుబ్బారెడ్డి, లాఫింగ్ క్లబ్ గౌరవాధ్యక్షుడు, అడ్వకేట్ నన్నేసాహెబ్, నాయకులు ప్రసాద్, డాక్టర్ భాస్కర్‌రావు, పర్వీన్, సాకత్‌హుస్సేన్, అడ్వకేట్ రమాదేవి, పిరమిడ్ ధ్యాన మందిరం సభ్యులు పాల్గొన్నారు.

అనుకున్నదొక్కటి.. అయినది ఒక్కటి

తీవ్ర నిర్వేదంలో ఆనం రామనారాయణరెడ్డి

- ఆశించిన స్థాయిలో చేరికలు లేక అసహనం
- వైఎస్సార్‌సీపీ వైపే ఆత్మకూరు ప్రజలు



టీడీపీ ఆత్మకూరు అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ద్వారా ప్యాకేజీలతో రాజకీయ పబ్బం గడుపుకొందామని భావించారు. అయితే వాటికి అమ్ముడుపోయేందుకు ప్రతి మండలంలో ఒకరిద్దరు మినహా నిజమైన వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు మొగ్గు చూపకపోవడంతో ఆనం పరిస్థితి అనుకున్నదొక్కటి, అయినది ఒక్కటి, బోల్తా కొట్టిందిలే బుల్లి పిట్ట అనే చందంగా తయారైంది.

ఆత్మకూరు రూరల్ : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సామాన్య ప్రజల్లో ఉన్న ప్రేమాభిమానాల ముందు టీడీపీ వేషాలు ఏ మాత్రం ఫలించడం లేదు. ఆత్మకూరు మున్సిపాలిటీ నుంచి పది మంది కౌన్సిలర్లు, 20 మందికిపైగా పార్టీ కీలక నేతలు, జెడ్పీటీసీ, ఎంపీపీ, చైర్మన్, వైస్ చైర్మన్లను టీడీపీలో చేర్చుకుంటే గెలుపు సునాయాశం అని ఆనం భావించారు. అయితే ఆత్మకూరు ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డి మినహా పట్టుమని పది మంది కూడా వెంట రాకపోవడం ఆనం శిబిరంలో నైరాశ్యం నిండింది. ఆత్మకూరు పట్టణానికి చెందిన ప్రజావైద్యుడు డాక్టర్ ఆదిశేషయ్య, డాక్టర్ ప్రణీత్ చౌదరి టీడీపీలో చేరుతున్నారంటూ తన మనుషుల ద్వారా ఊదరగొట్టినా వారు కన్నెత్తి కూడా చూడకపోవడంతో ఆనంలో మనోవేదన మొదలైంది.

మిగతా మండలాల్లోనూ అదే పరిస్థితి

సంగం మండలం నుంచి జెడ్పీటీసీ, సొసైటీ చైర్మన్, వివిధ హోదాల్లో ఉన్న అధికార పార్టీ నాయకులు తన వెంటే నడుస్తారని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కీలక నాయకుడు డాక్టర్ కృష్ణారెడ్డి కూడా తన వెంట నడుస్తారని కలలుగన్న ఆనం ఆశలు అడియాశలయ్యాయి. చేజర్ల మండలం నుంచి భారీ చేరికలు ఉంటాయని ఊహాలోకాల్లో తేలిన ఆనంకు అదేమీ జరగకపోవడంతో చిర్రెత్తుకొచ్చినట్లు తెలుస్తోంది. మర్రిపాడు మండలంలో ముఖ్య నాయకులందరూ తన పంచన చేరుతారని, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు గంపగుత్తగా టీడీపీ కండువా కప్పుకుంటారని భ్రమల్లో తేలిన ఆనం.. ఈ మేరకు మర్రిపాడులోనే మకాం వేసి తీవ్ర కసరత్తు చేసినా విఫలం విఫలమయ్యారు. వైఎస్సార్‌సీపీ కంచుకోటగా ఉన్న అనంతసాగరం మండలంలో వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు రాపూరు వెంకటసుబ్బారెడ్డి, ఊరిబిండి ప్రభాకర్‌రెడ్డిలను తన వలలో లాగేందుకు పెద్ద ఎత్తున చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టడంతో చివరికి చోటా నాయకులను ఆకర్షించే పనిలో పడ్డారు. అందులో కూడా విఫలం కావడంతో మకాం మార్చి మరో చోటికి వెళ్లారు. అనుమసముద్రంపేట మండలంలో వైఎస్సార్‌సీపీకి ఉనికిలేకుండా చేయాలని ముందస్తు ప్రణాళికతో ముందుకెళ్లిన ఆనం భారీ బహిరంగ సభ నిర్వహించినా ఫలితం లేక చతికిలపడ్డారు. తన ఎత్తుగడలకు సహకరించే విధంగా తెలుగుదేశం పార్టీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని నమ్మబలికి డబ్బు మూటలు సర్దుకున్నారు. చీకట్లో తనతో కలిసి వస్తానని చెప్పిన వారు సైతం ముఖం చాటేయడంతో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి నాయకులపై ఆనం రగిలిపోతున్నారని సమాచారం.

ఐదేళ్లకో పార్టీ

తన రాజకీయ ప్రస్థానంలో ఐదేళ్లకో పార్టీ మారడంతో పాటు ఎప్పటికప్పుడు నాయకులను, ప్రజలను మోసం చేయడం కోసం ఆనం వేసే పాచికలు వైఎస్సార్‌సీపీ ఆత్మకూరు అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి ముందు పారకపోవడంతో తీవ్రమైన అంతర్మథనంలో పడ్డారని తెలుస్తోంది. సొమ్ము ఒకరిది సోకు ఒకరిదిగా అన్నట్లుగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ద్వారా డబ్బు సంచులను వినియోగించి ఈ ఎన్నికల్లో గట్టు ఎక్కాలనుకున్న ఆనం ఆశలు ఫలించకపోవడంతో తీవ్ర ఫ్రస్టేషన్‌లో ఉన్నట్లు అర్థమవుతోంది.

వెంకటగిరిలో ఏమి చేశారు.. ఆనం

2014 ఎన్నికల నుంచి ఐదేళ్ల పాటు జనం మధ్య కానరాకుండా తిరిగిన ఆనం 2019 ఎన్నికల నాటికి వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని బతిమిలాడి వెంకటగిరి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీలో నిలిచి గెలిచారు. ఆత్మకూరులో వైఎస్సార్ భిక్ష వల్ల మంత్రి పదవి పొంది చేసిన పనులు తన గొప్పే అని చెప్పే ఆనం వెంకటగిరిలో గడిచిన ఐదేళ్లుగా ఏమి సాధించారో చెప్పాలని జనం ప్రశ్నిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు ప్రభుత్వ భవనాల నిర్మాణం తప్ప ఇంకేమి వెలగబెట్టలేని ఆనం, ప్రస్తుత ఎన్నికల్లో తనను గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందని పలువురు భావిస్తున్నారు. అంతేకాకుండా ఇటీవల మర్రిపాడు మండలం పడమటినాయుడుపల్లి ఎన్నికల ప్రచారం సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను ఉద్దేశించి దుర్భాషలాడడం, చేజర్ల మండలం ఆదూరుపల్లిలో స్థానిక జెడ్పీటీసీ పీర్ల పార్థసారథిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలతో ఆనం మరింత చులకన అయ్యారని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఎక్కువ అనుభవం, మీద పడిన వయసు రీత్యా ఇంటిలో విశ్రాంతి తీసుకోకుండా ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు తెరతీయడం ఆనం రామనారాయణరెడ్డి స్వయంగా చెప్పుకునే వారి వంశ ప్రతిష్టకు సైతం తీరని మచ్చగా మిగిలిపోవడం ఖాయమని సర్వత్రా అభిప్రాయపడుతున్నారు.

బెదిరింపుదారులకు ఓటుతో బుద్ధి చెప్పాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

- ఆత్మకూరు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

చేజర్ల : ప్రతిపక్ష నేతలు బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారని, వారికి ఓటుతో బుద్ధి చెప్పాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. చేజర్ల మండలం నాగులవెలటూరు గ్రామంలో ఆదివారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాగులవెలటూరు గ్రామానికి డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ.16 కోట్లు లబ్ధిదారులకు అందినట్లు తెలియజేశారు. రానున్న రోజుల్లో నాగులవెలటూరు రోడ్డును అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. 90 రోజుల్లో ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతిపక్ష అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి మా పార్టీ నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. పదేళ్ల ఆత్మకూరుకు ప్రాతినిధ్యం వహించిన ఆనం ఏమి చేశారో ప్రజలకు వివరిస్తే బాగుంటుందన్నారు. ఆత్మకూరు అభివృద్ధి పనులపై మాట్లాడాలే తప్ప వ్యక్తిగత విమర్శలు చేయకూడదన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ వేలూరు తిరుపతినాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి.చంద్రశేఖర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పి.బాలగంగాధర్‌రెడ్డి, పార్టీ మండల ఇన్‌చార్జి కిశోర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి ఎర్రగుంట పెంచలయ్య, పార్టీ నాయకులు బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పూనూరు రామమనోహర్‌రెడ్డి, ఎస్.ఓబయ్య, వేలూరు కేశవ, వెంకటేశ్వర్లు, మురళీకృష్ణ యాదవ్, జె.ఆనంద్, రోశయ్య, సుందరరామిరెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో మమేకం


పనులకు వెళ్తున్న మహిళలతో మాట్లాడుతున్న విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు : ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదివారం వేకువజామున పట్టణంలో మార్నింగ్ వాక్ చేస్తూ స్థానికులను పలకరించారు. సోమశిల రోడ్డు సెంటర్ నుంచి బీఎస్సార్ సెంటర్, కూరగాయల మార్కెట్ సెంటర్ మీదుగా ఎంజీఆర్ మున్సిపల్ బస్టాండ్ వరకు మార్నింగ్ వాక్ చేశారు. దారిలో పలువురిని ఆప్యాయంగా పలకరిస్తూ వారు చెప్పే సమస్యలను ఆలకించారు. దర్గా సెంటర్‌లో రజాక్ బాయ్ టీ స్టాల్ వద్ద స్థానిక నాయకులతో కలిసి టీ తాగారు. అనంతరం కూరగాయల మార్కెట్‌లో వ్యాపారులతో మాట్లాడారు. పనులకు వెళ్లే పలువురు మహిళలతో ముచ్చటించారు. బస్టాండ్‌లో పరిశీలించి వసతుల గురించి ఆరాతీశారు. ఆయన వెంట అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, పూనూరు రమేష్‌రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, ఉల్సా పెంచలయ్య, బాల అంకయ్య, తోడేటి మణి, సయ్యద్ జమీర్, ఇందూరు వంశీ, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ప్రారంభం


ఆత్మకూరు పాలిటెక్నిక్ కళాశాలలో సాగుతున్న పోస్టల్ ఓట్ల ప్రక్రియ

ఆత్మకూరు : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ఆదివారం ప్రారంభమైంది. ఆత్మకూరు ఆర్వో, ఆర్డీఓ కె.మధులత నేతృత్వంలో స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన పోస్టల్ ఓట్ల ప్రక్రియలో పట్టణంతో పాటు మండలాలకు చెందిన పలువురు ఎన్నికల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని తమ ఓట్లు నమోదు చేశారు. కాగా ఓటర్లు కాకుండా ఇతరులు లోపలికి వెళ్తున్నారని, పోటీ చేసే అభ్యర్థితో మరో ముగ్గురు పక్కనే వెళ్తుండడంపై జెడ్పీ మాజీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి అభ్యంతరం తెలిపారు. ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆమె పోటీ చేసే అభ్యర్థి, ఓటర్లు మాత్రమే లోపలికి వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన ప్రక్రియ సాయంత్రం 7.30 గంటల వరకు కొనసాగింది.

వడదెబ్బతో వృద్ధురాలి మృతి

సంగం : వడదెబ్బతో ఓ వృద్ధురాలు మృతిచెందిన ఘటన మండలంలోని మక్తాపురంలో శనివారం రాత్రి జరిగింది. కుటుంబసభ్యుల వివరాల మేరకు.. మక్తాపురానికి చెందిన రమణమ్మ (65) శనివారం పనినిమిత్తం బుచ్చిరెడ్డిపాళెం వెళ్లారు. ఎండలో వెళ్లి ఇంటికి రావడంతో వడదెబ్బ గురై మృతి చెందారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి


రాజు మృతదేహం

సోమశిల: అనంతసాగరం మండలంలోని సోమశిల జలాశయంలో చేపల వేటకు వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతిచెందాడు. స్థానికుల కథనం మేరకు.. పాలిపి రాజు (32) అనే వ్యక్తి ఆదివారం జలాశయంలో చేపల వేట చేస్తున్నాడు. ఈ సమయంలో నీటి పడి వలలో చిక్కుకున్నాడు. సమీపంలో ఉన్న తోటి మత్స్యకారులు గుర్తించి అతడిని బయటకు తీసి ప్రైవేట్ వాహనంలో ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతిచెందాడని వైద్యులు నిర్ధారించారు. సమాచారం అందుకున్న సోమశిల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రాజు మృతదేహాన్ని చూసిన కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

పేదల ప్రభుత్వాన్ని గెలిపించండి


ఆత్మకూరురూరల్ : కరటంపాడులో ఎన్నికల ప్రచారం చేస్తున్న జేసీఎస్ కన్వీనర్, నాయకులు


సంగం : ఎన్నికల ప్రచారంలో నాయకులు


సోమశిల : పాతాళపల్లిలో..


ఆత్మకూరురూరల్ : యర్రబల్లిలో ప్రచారం చేస్తున్న ఎన్నారై

ఆత్మకూరురూరల్ : రానున్న ఎన్నికల్లో పేదల ప్రభుత్వాన్ని గెలిపించాలని రూరల్ జేసీఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర కోరారు. మండలంలోని కరటంపాడు పంచాయతీలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆత్మకూరు అసెంబ్లీ అభ్యర్థిగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా వేణుంబాక విజయసాయిరెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రమీల, సర్పంచ్ బొలిగర్ల వెంకటేశ్వర్లు, కరటంపాడు ఎంపీటీసీ ఖాసీంసా, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకటేశ్వరపురం, కంద్రిక గ్రామాల్లో..

సంగం : మండలంలోని వెంకటేశ్వరపురం, కంద్రిక గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ కంటాబత్తిన రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నికల నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. ఆయన వెంట కస్టర్ ఇన్‌చార్జిలు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారు.

పాతాళపల్లి పంచాయతీలో..

సోమశిల : అనంతసాగరం మండలం పాతాళపల్లి పంచాయతీ పరిధిలోని గోవిందంపల్లి, పాతాళపల్లిలో వైఎస్సార్‌సీపీ నాయకుడు బిజివేముల పిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ మునమాల పాపిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాతదేవరాయపల్లిలో

మండల పరిధిలోని పాతదేవరాయపల్లిలో ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమం కొనసాగాలంటే జగనన్నే రావాలి

ఆత్మకూరు : సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి సీఎం కావాలని వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని 6, 11 వార్డుల్లో ఆదివారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమం అందించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమాల్లో పార్టీ పట్టణాధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, కౌన్సిలర్లు గుడి సంధ్య, నోటి విజయజ్యోతి, నాయకులు వినయ్‌కుమార్‌రెడ్డి, లెక్కల జైపాల్‌రెడ్డి, కొప్పోలు వెంకటేశ్వర్లు, తిరుపాలు యాదవ్, సీహెచ్ వెంకటేశ్వర్లు, సురేంద్ర, గోవర్ధన్, మాజీ కౌన్సిలర్ దొరసానమ్మ, తోడేటి మణి పాల్గొన్నారు.

జువ్వలగుంటపల్లిలో..

అనుమసముద్రంపేట : మండలంలోని జువ్వలగుంటపల్లి గ్రామంలో రాజవోలు సొసైటీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని, ప్రజలు వైఎస్సార్‌సీపీని ఆదరించాలని కోరారు.

చిత్తలూరు గ్రామంలో..

చేజర్ల : మండలంలోని చిత్తలూరు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నేతలు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో యడ్లపల్లి శ్రీనివాసులునాయుడు, కూరపాటి భక్తవత్సలబాబు, తెల్లబాటి వెంకట కృష్ణయ్య పాల్గొన్నారు.

పడకండ్ల పంచాయతీలో..

ఆత్మకూరురూరల్ : మండలంలోని పడకండ్ల పంచాయతీ పరిధిలో గండ్లవేడుకు చెందిన ప్రవాస భారతీయుడు కొల్లి అఖిల్‌నాయుడు వైఎస్సార్‌సీపీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా విక్రమ్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు దాడి శ్రీనివాసులు, కొల్లి దొరస్వామినాయుడు, వెంకటరమణయ్య, రాఘవులు, శ్రీహరినాయుడు, మహ్మద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

అప్పారావుపాళెంలో..

మండలంలోని అప్పారావుపాళెం పంచాయతీ పరిధిలో పార్టీ బూత్ కమిటీ కన్వీనర్ చంద్రా హజరత్‌నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక నాయకుడు ప్రసాద్‌నాయుడు, సచివాలయ కన్వీనర్, క్లస్టర్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

– **మర్రిపాడు :** మండలంలోని పొంగూరుకంద్రిక, పొంగూరు, కేతిగుంట, పల్లిపాడు గ్రామాల్లో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు మేకపాటి పృథ్వీరెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు పాల్గొన్నారు.


చేజర్ల : చిత్తలూరులో..


ఆత్మకూరురూరల్ : అప్పారావుపాళెంలో..


మర్రిపాడు : ఎన్నికల ప్రచారంలో మేకపాటి పృథ్వీరెడ్డి


ఆత్మకూరు 11వ వార్డులో..


ఆత్మకూరు ఆరో వార్డులో..


అనుమసముద్రంపేట : జువ్వలగుంటపల్లిలో..